




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి: 04 సంచిక: 193 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 22 గురువారం ఆగస్టు 2024 పేజీలు: 9 వెల: రూ. 6/-




# ఎమ్మెల్యేలకు రుణమాఫీ?

రుణమాఫీ కాలేందటూ రోడ్డెక్కి రైతులు ఆందోళన చేస్తున్నార్రు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు, నేతలకు మాత్రం రుణమాఫీ కావడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటినేతలు ఈ జాబితాలో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాండూరు డీసీసీబీ బ్యాంకులో ఆయనకు రూ.1.50 లక్షల రుణం మాఫీ అయ్యింది. ఇక ఈ జాబితాలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం రూ.4,00,000), కవ్వంపల్లి సత్యనారాయణ (రూ.1,27, 119), వేముల వీరేశం (రూ.1,20,000), గండ్ర సత్య నారాయణ (రూ.1,50,000), రాందాస్ మాలోత్ (రూ.2,64,292), (రూ.1,31,368), కోరం కనకయ్య(రూ.2,12,780) కూడా ఉన్నారు.

- పేదల పక్షం అని చెప్పుకోవడం తప్పు....చేతల్లో శూన్యం
- రోడెక్కి ఆందోళన బాట పట్టిన అన్నదాతలు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పేదోడు
- రుణమాఫీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసమా...రైతుల కోసమా...?
- మండి పడుతున్న రైతులు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఎమ్మెల్యేల జాబితా

**ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు 21,** వడ్డించేవాడు మనోడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా మనకు కావాల్సినవి వస్తాయి అంటారు. ఇప్పుడు రుణమాఫీ సంగతి కూడా అలాగే ఉంది. అనర్హులంటూ రైతులకు రుణ మాఫీని దూరం చేస్తున్న రేవంత్ సర్కార్.. అయిన వారికి మాత్రం పైసా నష్టం లేకుండా చేస్తుంది. రుణమాఫీలో పేదోడి పొట్టగొడుతూ పెద్దోళ్ల గల్లాలు నింపుతోంది. ఇప్పటికే రాష్ట్ర రైతాంగం రుణమాఫీ కాలేదని రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే, పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసి తన విశాల హృదయాన్ని చాటుకుంది

మిగతా 2లో

## ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదు

- 22 లక్షల మందికే మాఫీ
- మా వద్ద 41.78 లక్షల మంది రైతుల వివరాలు
- ఐదేండ్ల రుణాలు మాఫీ
- అందరికీ అయ్యే దాకా
- రుణ మాఫీ ప్రక్రియ కొనసాగుతుంది:
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



:రుణమాఫీలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు పంట రుణాలను మాఫీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

2

## అప్పటి భవనం ఇప్పుడు ఎలా కూలుస్తారు

హైడ్రాకున్న పరిధులేంటి: హై కోర్టు



2

## ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూసేకరణలో వేగం పెంచాలి

- పారదర్శకత పాటించాలి
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అలైన్‌మెంట్
- అధికారులకు సీఎం రేవంత్ పలు సూచనలు



2

## క్యాబ్‌ల మోత

- దంచికొడుతున్న వానలు...
- ఎక్కడిక్కడ నిలిచిపోతోన్న వాహనాలు
- క్యాబ్‌లను ఆశ్రయిస్తున్న జనం
- తడిపిమోపడవుడున్న బిల్లు



**హైదరాబాద్, ఆగస్టు 21,** రాజ్ ఆకుల అనే వ్యక్తి పని మీద ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన కార్యాలయానికి వెళ్లాలనుకున్నాడు. వర్షం పడుతున్నందున క్యాబ్ బుక్ చేసుకున్నాడు. ఆయన క్యాబ్ ఎక్కినప్పుడు ఫేర్ రీజనబుల్ గానే ఉంది. కానీ గమ్యానికి చేరుకునేసరికి మైండ్ బ్లాంక్ అయిపోయింది. బిల్లు రూ. 3100 చూపించింది. కట్టక తప్పదు కాబట్టి కట్టేశారు. రాజ్ ఆకుల ప్రయాణిస్తున్నప్పుడు వర్షం పడింది. ట్రాఫిక్ జామ్ అయింంది. ఈ కారణంగా బాగా ఆలస్యం అయింది. అయితే అంత మాత్రాన... ఒక్క సారే .. వందల నుంచి వేలకు బిల్లు తీసుకెళ్తారా అని ఆశ్చర్యపోయారు. కస్టమర్ కేర్‌ను సంప్రదిస్తే.. బిల్లింగ్‌లో ఎలాంటి పొరపాటు లేదని.. అది సరైన చార్జీనేనని స్పష్టం చేశారు. దీంతో ఇది కార్పొరేట్ లూటీ అని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఉబెర్‌కు.. కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖకూ ట్యాగ్ చేశారు. రాజ్ ఆకుల ట్వీట్ కింద క్యాబులతో తాము పడిన బాధల్ని ఇతరులు

మిగతా 2లో

## త్వరలో ఇందిరమ్మ ఇండ్లు

- నియోజకవర్గానికి 3500
- జమలాపురాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఇందిరమ్మ ఇండ్లకు త్వరలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను ఖరారు చేసి, భూమిపూజ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని చెప్పారు.

2

## న్యాయం కోసం పోరాడితే రైతులపై కేసులా...

- రైతుల పక్షాన పోరాటానికి బిఆర్ఎస్ సిద్ధం
- మంత్రుల మధ్య సమన్వయం లేదు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### క్యాబ్‌ల మోత

పంచుకోవడం ప్రారంభించారు. క్యాబుల్ని తరచూ బుక్ చేసుకునేవారందరికీ ఇలాంటి అనుభవాలు ఉన్నాయని ఆ ట్వీట్ల రిప్లయ్‌లను చూస్తే అర్థమవుతుంది. గత వారం రోజులుగా రోజూ ఉదయం పూట ఎం.. మధ్యాహ్నం నుంచి వర్షం దంచి కొడుతోంది. ఆ వర్షాలుమామూలువి కావు. రోడ్లు బ్లాక్ అయిపోతున్నాయి. ఫలితంగా ట్రాఫిక్ జామ్ అయిపోయి వాహనాలు ఎక్కడివక్కడ ఆగిపోతున్నాయి. గంటల తరబడి ముందుకు కదలడం లేదు. ఈ ట్రాఫిక్‌లో క్యాబ్ ఇరుక్కుపోతే.. డ్రైవర్లు దిలాసాగానే ఉంటున్నారు. కానీ ప్యాసింజర్లకు మాత్రం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కొన్ని ఏరియాల్లో క్యాబుల్లో వెళ్తున్న వారి జేబుకు చిల్లులు పడుతున్నాయి.

### త్వరలో ఇందిరమ్మ ఇండ్లు

**ఎర్రుపాలెం, ఆగస్టు 21:** త్వరలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను ఖరారు చేసి, భూమిపూజ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు.



ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, అందుకు అందరినీ ఉరికిస్తామని, నిమిషం సమయం కూడా వృథా చేయబోమని చెప్పారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. జమలాపురం గ్రామాన్ని రాష్ట్రానికే వన్నె తెచ్చే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ నుంచి అధికారికంగా తూము ఏర్పాటు చేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారుస్తామని తెలిపారు.

### భూసేకరణలో వేగం పెంచాలి

హైదరాబాద్: ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని, పారదర్శకత పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం భూసేకరణలో వేగం పెంచాలని కూడా ఆయన ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అలైన్ మెంట్ ఉండాలన్నారు.ఆర్‌ఆర్‌ఆర్ కింద సంగారెడ్డి–భువనగిరి–చౌటుప్పల్ మార్గంలో భూసేకరణ దాదాపు పూర్తి కాగా, దక్షిణ భాగంలో చౌటుప్పల్–ఆమన్ గల్–షాద్ నగర్–సంగారెడ్డి పరిధిలో 189.20 కిలో మీటర్ల మార్గానికి భూసేకరణ, అలైన్ మెంట్ అంశాలపై అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని అధికారలకు సూచించారు.

### న్యాయం కోసం పోరాడితే కేసులా...

హైదరాబాద్: రుణమాఫీ కోసం ఆందోళనలు చేస్తున్న రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ జరగలేదని కాంగ్రెస్ మంత్రులే చెబుతుండడంతో వాళ్లకే సమన్వయం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా రేపు బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రేపు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని కెటిఆర్ ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ ఎప్పటి వరకు చేస్తుందో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. బిఆర్‌ఎస్ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని, ఇప్పుడు రైతుల కోసం పోరాటం చేయడానికి బిఆర్‌ఎస్ సిద్ధంగా ఉందని పిలుపునిచ్చారు. కోస్గి మండలంలో 20,239 మంది ఉంటే 8527 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఎరుపుమల్లలో యాదగిరి కుటుంబానిని రుణమాఫీ జరగలేదని, ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఉంటే ఒకరికి చేస్తామన్నారని, తరువాత ఇతరులకు చేస్తామని చెప్పి రుణమాఫీ ఇంకా ఎందుకు చేయలేదని కెటిఆర్ ప్రశ్నించారు.

### ఎమ్మెల్యేలకు రుణమాఫీలు..

రేవంత్ సర్కార్. పేదల పక్షం అని చెప్పుకోవడం తప్ప చేతల్లో మాత్రం ఏం లేదన్న విమర్శలకు నిదర్శనంగా నిలుస్తోంది. బడా బాబులకు రుణమాఫీ చేస్తూ.. చిన్న సన్నకారు రైతులకు మొండి చేయి చూపిస్తోంది. పెద్ద పెద్ద బంగళాల్లో, మందీమార్బలం ఉండే ఎమ్మెల్యేలకు రుణ మాఫీ చేసిన ప్రభుత్వం సాదాసీదా రైతాంగాన్ని మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పిస్తోంది. సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు రుణమాఫీ అయ్యిందన్న వార్త సరికొత్త చర్చకు దారితీస్తుంది. ఈ జాబితాలో చాలా మంది అధికార ఎమ్మెల్యేలు ఉండటం విశేషం. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బున్నోళ్లకు రుణమాఫీ చేస్తూ, పేద, దిగువ మధ్యతరగతి రైతులకు అన్యాయం చేసిందని మండిపడుతున్నారు.తెలంగాణలో చాలా మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు. రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు, నేతలకు మాత్రం రుణమాఫీ కావడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటినేతలు ఈ జాబితాలో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాండూరు డీసీసీబీ బ్యాంకులో ఆయనకు రూ.1.50 లక్షల రుణం మాఫీ అయ్యింది. ఇక ఈ జాబితాలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం(రూ.4,00,000), కవ్వంపల్లి సత్యనారాయణ(రూ.1,27, 119), వేముల వీరేశం(రూ.1,20,000), గండ్ర సత్య నారాయణ (రూ.1,50,000), రాందాస్ మాలోత్ (రూ.2,64,292), (రూ.1,31,368), కోరం కనకయ్య(రూ.2,12,780) కూడా ఉన్నారు. వీరికి సంబంధించిన డాక్యుమెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఎమ్మెల్యేలకు రుణమాఫీ నేపథ్యంలో రేవంత్ సర్కార్ రుణమాఫీ చేసింది రైతుల కోసమా, లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసమా అన్న ప్రచారం జరుగుతోంది. రాజకీయ పలుకుబడి ఉన్న ఆసాములకు కూడా రుణమాఫీ అవుతోంది కానీ, తమకు మాత్రం కావడం లేదని రైతులు వాపోతున్నారు. అనర్హులుగా తమను జాబితాలో తొలగించిన ప్రభుత్వం? ట్యాక్సులు కట్టగల, డబ్బు, దస్కమున్న ఈ పెద్దలకు ఎలా రుణమాఫీ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. తమను మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పుతూ, వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్లమనే చెప్పే ప్రభుత్వం వాళ్లకు ఎలా చేస్తుందని నిలదీస్తున్నారు.

### ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదు

ఖమ్మం, ఆగస్టు 21 :రుణమాఫీలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు పంట రుణాలను మాఫీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. ప్రభుత్వం వద్ద 41,78,892 మంది రైతుల డాటా ఉన్నదని వెల్లడించారు. ఆయా రైతులు సుమారు 40 బ్యాంకులకు చెందిన 5,782 బ్రాంచీల్లో రూ.31 వేల కోట్ల పంట రుణాలు తీసుకున్నట్టు గుర్తించామని తెలిపారు. ఇందులో ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. వీరంతా రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్నవారేనని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. బ్యాంకుల తప్పిదాలు, సాంకేతిక కారణాల వల్లనే రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అందరికీ రుణమాఫీ అయ్యే దాకా ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ముందుగా రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్నవారికి మాఫీ చేస్తామని తెలిపారు.రూ.2 లక్షలకుపైన రుణం తీసుకున్న వారి విషయంలో ఏమి చేయాలనే అంశంపై క్యాబినెట్‌లో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రుణాలను కూడా దశలవారీగా మాఫీ చేస్తామని తెలిపారు. అయితే, రూ.2 లక్షలపైన రుణం ఉన్నవారు ఆపై మొత్తం కట్టాల్సి ఉంటుందని, ఆ తరువాతే వారికి మాఫీ పూర్తవుతుందని స్పష్టంచేశారు. తెల్లరేషన్ కార్డు లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. అర్హులైన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఆధార్ నంబర్‌లో తప్పులు, బ్యాంకు ఖాతాలో తప్పులు సహా ఇతరత్రా ఏమైనా కారణాల వల్ల రుణం మాఫీ కాకపోతే అలాంటి రైతుల కోసం మండల కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారి, గ్రామాల్లో వీవోఏలు, బ్యాంకుల వద్ద అధికారులను ప్రత్యేకంగా నియమించినట్టు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులకు దరఖాస్తు అందజేయాలని సూచించారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, కుటుంబాలను నిర్ధారించిన తరువాత ఆయా ఖాతాలకు రుణమాఫీ డబ్బులు చెల్లిస్తామని తెలిపారు.2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలనే మాఫీ చేస్తున్నామని తుమ్మల స్పష్టం చేశారు. ఎన్నికల హామీ ఇచ్చిన నాటి నుంచి రుణాలు మాఫీ చేద్దామనే చర్చ క్యాబినెట్‌లో జరిగినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం గత ఐదేండ్లలో రైతులు తీసుకున్న రుణం మొత్తం మాఫీ చేయాలని నిర్ణయించారని చెప్పారు.

### అప్పటి భవనం ఇప్పుడు ఎలా కూలుస్తారు:

హైదరాబాద్: జన్వాడ ఫాంహౌస్ కూల్చివేయొద్దని ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధులు ఏంటని హైకోర్టు ఎఏజిని ప్రశ్నించింది. హైడ్రా అనేది స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా ఏర్పాటు చేశామని కోర్టుకు ఎఏజి తెలిపారు. ప్రదీప్‌రెడ్డి వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేకపోవడంతో పాటు జన్వాడలో ఉన్న ఫాంహౌస్ జిఒ 111లోకి వస్తుందని, జిఒ 111 పరిధిలోని భూములు, కట్టడాలను నీటిపారుదల శాఖ పరిశీలిస్తుందని ఎఏజి కోర్టుకు వివరించారు. హైడ్రా కూల్చివేతలపై కూడా ఉన్నత న్యాయం స్థానం ప్రశ్నించింది. స్థల యజమానులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని, స్థానిక సంస్థల అనుమతితోనే నిర్మాణాలు జరుగుతాయని, 15–20 ఏళ్ల తరువాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణమంటూ కూల్చివేయడమేంటని న్యాయస్థానం అడిగింది. కూల్చివేతల గురించి చర్చించాల్సిన అవసరం ఉందని హైకోర్టు తెలియజేసింది. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

**మంథని**మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.

బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణంలోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.మంథని పట్టణంలో నూతన పురపాలక భవనం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు గుర్తించామని, మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని, వీటినీ మహిళలు వినియోగించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటేటివ్ చేంజ్ రావాలని, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు. అనంతరం ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ× గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుకబడిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలని ఎంపీ కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఉద్యమ సాహిత్య పరిశోధకుడు- ప్రజా రచయిత డాక్టర్ ముత్యం మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి సంతాపం

అక్షరవిజేత,పాపన్నపేటప్రజా రచయిత, ఉద్యమ సాహిత్య పరిశోధకుడు ఆచార్య కామ్రేడ్ డాక్టర్ కె ముత్యం మృతి పట్ల ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల 1985 నాటి అధ్యక్షులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మండలం మారుమూల గ్రామమైన బాచన్ పల్లిలో జన్మించిన ముత్యం 1981 మధ్యకాలంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా పనిచేశారని, నాలుగు దశాబ్దాల పైగా రచయితగా, సాహితీ పరిశోధకుడిగా శ్రీకాకుళం విప్లవ పోరాటంపై అద్భుత పరిశోధన చేసిన మహోన్నత వ్యక్తి ముత్యం అని శశిధర్ రెడ్డి కొనియాడారు. 25 పుస్తకాలను ముత్యం రచించారని, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల సంఘం అధ్యక్షులుగా, ప్రగతిశీల కార్యకర్తగా, ప్రగతిశీల ఉద్యమానికి పునాది వేసిన మహనీయులు ముత్యం సేవలను శశిధర్ రెడ్డి గుర్తు చేశారు. ఆచార్య ముత్యం మృతి పట్ల ఆయన కుటుంబానికి శశిధర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# మెడికల్ అఫీసర్స్ గైర్హాజరుపై డిఎం అండ్ హెచ్ఓ ఆగ్రహం

**ఒకరోజు వేతనం నిలుపుదల- మెమోలు జారీ**

అక్షరవిజేత,పాపన్నపేటపాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్ లు గైర్హాజరు పట్ల మెదక్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాపన్నపేటలో ప్రధానంగా బుధవారం సంత రోజు కోవడం మండల పరిధిలోని వివిధ గ్రామాల పేషెంట్స్ ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. సంత రోజు పీహెచ్ సి లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు విధులకు హాజరు కాకపోవడం పై డిఎం అండ్ హెచ్ ఓ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేస్తూ,మెమోను సైతం జారీ చేస్తున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డులను, మందులను తనిఖీ చేసి, పరిసరాలను పరిశీలించారు. పీహెచ్ సి ల్యాబ్ లో మలేరియా ఆర్డిటి, డెంగ్యూ, ఎన్ఎస్, ఐజి, ఐజిఎం కిట్లు అందుబాటులో ఉన్నాయని, పరీక్షలు ఇక్కడే నిర్వహిస్తారని తెలిపారు. పాపన్నపేట వైద్య సిబ్బంది సి హెచ్ ఓ



కే చందర్, వైద్య సిబ్బంది సంపత్ రావు, దుర్గరాజు, మంజుల, శ్రీనివాస్ రెడ్డి, రోజా, శారద, స్వప్న, గంగమని,పాండు తదితరులున్నారు.

# చెప్పుడు కాదు నిరూపించాలి..

**మాజీ ఎమ్మెల్యే అర్ధరహితమైన ఆరోపణలను మానుకోవాలి**
**మట్టి కోసం 200 రూపాయల టోకెన్ పెట్టి ప్రజలను పీడించావు**
**ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..**
**కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటనారాయణ**
**రైతు సమన్వాయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి**



అక్షరవిజేత కోదాడ. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై చేసిన అర్ధరహితమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణ%శీ% నిర్వహించిన విలేకరులసమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన అండగా నిలబడుతుంటే, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. కోదాడలో సైతం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గన్ని వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తుంటే, కావాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పసలేని ఆరోణలు చేస్తున్నారని అన్నారు. కోదాడలో ఎమ్మార్పీ కంటే 15 రూపాయలు ఎక్కువగా లిక్కర్ అమ్ముతున్నారని కాంగ్రెస్ నాయకుల పై అసత్య ఆరోపణలు చేయడం కాదని ఎక్కడ అమ్ముతున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. నీ హయాంలో 200 రూపాయల టోకెన్ ఇచ్చి మట్టి తోలుకొన్న రోజులను ప్రజలు ఇంకా మరిచి పోలేదని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తా అని దళిత మహిళ దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేయడం, రెవెన్యూ పోలీస్ వివిధ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని దందాలు చేసింది నిజం కాద అన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతి పనిలో అవినీతి రాజ్యమైలిందన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని 58 వేల భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తన పేరు మసకబారి పోతుందేమోనని ఉద్దేశంతో ఆరోపణలు చేసి హడావుడి చేయాలనుకోవడం తప్ప ఇందులో ఎటువంటి వాస్తవాలు లేవన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి మాట నిలుకుందాని అన్నారు.

రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరికీ గడువులోగా ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని తీసుకుర్ణ నిర్ణయం హర్షణీయమని ఆయన అభివర్ణించారు. రుణమాఫీతో నియోజకవర్గంలో చాలా కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదన్నారు. గతంలో కూడా ఒకేసారి రుణమాణీ చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుంతుందన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న కమ్మర్ పల్లి ఏపీఓ

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల ఏపీఓ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాదులో ధనసరి సీతక్క, పి.ఆర్.ఆర్.డి ప్రిన్సిపల్ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్పు సిఈఓ దివ్య సమక్షంలో కమ్మర్ పల్లి మండల ఏపీఎం గా ఉత్తమ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని కుంట గంగారెడ్డి అన్నారు. ఈ ఉత్తమ అవార్డు జీవిత కాలంగా నా జీవితంలో మధురాను మృతి మధురంగా నిలిచిపోతుందన్నారు. కమ్మర్ పల్లి మండల స్వయం సహాయక గ్రూప్ మహిళల అభివృద్ధిలో, అన్ని రంగాలలో రాణించేలా కృషి చేయడం పట్ల, అంతే కాకుండా రాష్ట్ర



యూనియన్ అధ్యక్షులుగా సెర్ప్ ఉద్యోగుల, ఐకెపి ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరంగా శాంతియుతంగా ఉద్యమాలను నిర్వహించడం, పట్ల ఉత్తమ అవార్డు రావడం మరింత బాధ్యతలను ఉత్తమ అవార్డు వల్ల తమ తోటి ఉద్యోగుల కోసం ఉద్యమ నిర్వహించడం, స్వయం సహాయక గ్రూప్ మహిళల అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన బాధ్యత పెరిగిందన్నారు. ఉత్తమ అవార్డు, తోటి ఉద్యోగులకు, తోటి మండల స్వయం సహాయక గ్రూపు మహిళలకు దక్కుతుందని కమ్మర్ పల్లి మండల ఏపీఎం కుంట గంగారెడ్డి పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం రూ. 10 వేలు అందించిన ఆటో యూనియన్ సభ్యులు

అక్షర విజేత చెన్నారావుపేట మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంగా 10 వేల రూపాయలు అందించిన చెన్నారావుపేట మండల ఆటో యూనియన్ మండల కేంద్రానికి చెందిన పబ్బతి ప్రతాప్ రెడ్డి (ఆటో డ్రైవర్)మరణించగా స్పందించిన చెన్నారావుపేట ఆటో



యూనియన్ ఆర్థిక సాయం 10 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంది క్రిష్ణ రెడ్డి సిద్ధ ఉపేందర్ యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం ముఖ్య సలహాదారులు నాంపల్లి సంపత్ ముదురుకొల్ల భిక్షపతి ఉపాధ్యక్షుడు సాదు రాజు ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్ క్యాషియర్ ఉప్పుల రాజు జాయింట్ సెక్రెటరీ అంద్ర చిన్నయ్య కమిటీ మెంబర్లు కరెడ్ల శివ జంగిలి రాజు సుంకరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు,

# రూ. 2 లక్షల చెక్కును అందజేసిన బిఆర్ఎస్ నాయకులు ఎం దేవెందర్ రెడ్డి



అక్షరవిజేత, పాపన్నపేటపాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలో గత ఏడాది 8 నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబానికి రూ.2 లక్షల భీమా చెక్కును బిఆర్ఎస్ నాయకులు ఎం దేవేందర్ రెడ్డి అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బాధితుడు మృతి చెందడంతో రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాడేపు సోములు, చింతల నర్సింలు, మాజీ సర్పంచ్ దుర్గారెడ్డి, మల్లేష్ ముదిరాజ్, అజయ్ గౌడ్, గొల్ల కిష్టయ్య, రాజా గౌడ్, యాద గౌడ్, నాగరాజ్, అమృత రావు, బాలరాజ్ గౌడ్, పాల్గొన్నారు.

# యూరియా సబ్సిడీనీ రైతులు వినియోగించుకోవాలి

**- చేర్యాల పిఎసిఎస్ చైర్మన్ మేర్గు కృష్ణ గౌడ్**

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో అయినాపుర్ గ్రామంలో చేర్యాల పిఎసిఎస్ చైర్మన్ మేర్గు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కో ఆపరేటివ్ సొసైటీ తరపున యూరియా లారీ లోడ్ లను అన్ని గ్రామాల రైతులకు సబ్సిడీ రూపంలో 45 కిలోల బ్యాగ్ నీ కేవలం 280 రూపాయలకే అందివ్వడం జరిగింది. ఫెర్టీలేజర్ షాప్లల్లో 300 నుండి 320 వందలు యూరియా బస్తాను విక్రయించడం జరుగుతున్నది కావున కో ఆపరేటివ్ సొసైటీ నుండి వచ్చే సబ్సిడీ యూరియా బస్తాలను రైతులు వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేర్గు కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ జయరాములు, మల్లం శ్రీనివాస్, మల్లం మహిపాల్, అచ్యుత్ రెడ్డి, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## సానిటరీ పాడ్స్ పంపిణీ చేసిన లయన్ క్లబ్ సభ్యులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలోని పల్లె దావఖానా వద్ద మోర్తాడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మోర్తాడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, కార్యదర్శి పబ్బ సంజీవ్, కోశాధికారి సామ శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్మన్ చౌక్కాయి గంగారెడ్డి, సభ్యులు భోగ ఆనంద్, ఏలాల భూమారెడ్డి, మామిడాల మనోహర్ మాట్లాడుతూ, నిరుపేద మహిళలకు సానిటరీ పాడ్స్ పై అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్యపరంగా నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. ప్రతి కుటుంబంలో మహిళలు సానిటరీ పాడ్స్ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, దీంతో ఆరోగ్యపరంగా ఎంతో మంచిదని వారన్నారు. ప్రతి కుటుంబంలో ఇకనైనా ప్రతి మహిళ చానిటరీ పాడ్స్ వాడాలని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఏర్గట్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాము



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల ఏర్గట్ల మండల కేంద్రమైన ఏర్గట్ల మండల నూతన ఎస్సైగా రాము బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎర్గట్ల గ్రామ బస్టాండ్ ప్రాంతంలో టాక్సీ డ్రైవర్ లు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లతో పాటు, టాక్సీ యజమానులతో, ఇతరాత్ర పలు వాహనదారులతో ఏర్గట్ల మండల నూతన ఎస్సై, రాము ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనదారులు రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్, వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు, సరైన కాగితాలు కలిగి ఉండి, అతివేగంగా కాకుండా, అతి జాగ్రత్తగా వాహనాలు నడపాలని నూతన ఏర్గట్ల మండల ఎస్సై, రాము వాహనదారులకు అవగాహన సదస్సులో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హొంగార్డులు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ప్రజలు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలి

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు పోలీసులకు అందించాలని మోర్తాడ్ మండల నూతన ఎస్సై విక్రం భూపల్లి కోరారు. బుధవారం రోజున మోర్తాడ్ మండల నూతన ఎస్ఐ గా విక్రం భూపల్లి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పండగలను కలిసి, మెలిసి, కుల మతాలకతీతంగా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, వచ్చే పండగలను పురస్కరించుకొని, పండుగలు జరుపుకునే ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## అంబేడ్కర్ విగ్రహంను సందర్శించిన దళిత బహుజనులు

అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అధీనంలో సకల భారతీయుల భాగ్యవిధాత, ప్రపంచంలోనే అతిపెద్ద తొలి విగ్రహం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ను నిర్మించిన ఘనత పొందారు. ఈ అతి ఉత్తమ భవ్యదివ్యమైన విగ్రహం ఏర్పాటుకు మూల కారణం మూలవాసులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలలో విపరీతంగా పెరుగుతున్న "బహుజన సైద్ధాంతిక ఆలోచన, కుల అస్తిత్వ చైతన్యం" అనేది జగమెరిగిన సత్యం. రాష్ట్రంలోనున్న బహుజనులు తమ ఎజెన్సీ ప్రాంతాల నుంచి, తండాల నుంచి, గ్రామాల నుంచి హైదరాబాద్ పట్టణం వెల్లారంటే ఆ భవ్య క్రియేషన్స్ అంబేడ్కర్ చిహ్నం చూడక మానరు. అట్టి స్మారక చిహ్నంలో తమ ఉజ్జ్వల భవిష్యత్తును చూసుకుంటారు. ఆయనను చూసిన వెంటనే ఆయన చెప్పిన మానవీయ సిద్ధాంతం, చూపిన మార్గాలపై నడవాలని మరింత స్ఫూర్తిని పొందుతారు. నిన్న "రక్షా బంధనం" పండుగ నిమిత్తంగా జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం అట్టి విగ్రాహన్ని సందర్శించారు. ఈ మేరకు ముక్తిధాత బాబాసాహెబ్ కు ఘనంగా



నివాళి అర్పించారు. అనంతరం సమీపంలోని హుస్సేన్ సాగర్ లో ఉన్న అంబేడ్కర్ గురువైన తథాగత్ గౌతమ బుద్ధుడి ఏకధంత శిల్పాన్ని కూడా సందర్శించారు. ఇందులో జర్నలిస్ట్ మామిడి రాజు, తల్లీ ఎం.గంగవ్వ, దళిత సంక్షేమ సంఘం నాయకులు మామిడి రవి, భార్య సుమలత, అఖీరానంధన్, మామిడి మహన్విత్, అనామిక, తదితరులు సాంస్కృతిక పర్యటనలో ఉన్నారు.

## రుణమాఫీ జరిగే వరకు బిఆర్ఎస్ ఉద్యమాలను చేస్తుంది

అక్షర విజేత, మోర్తాడ్ : ఎన్నికల సమయంలో రైతులకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, దాదాపు 9 నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని భీంగల్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులను మోసం చేస్తూ, ఆగస్టు 15వ తేదీ లోపల రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను అవమానపరుస్తూ, రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో మొత్తం రైతులకు రుణమాఫీ చేయకుండా కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేసి, మరికొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండా మొత్తం రైతాంగానికి రూ.2లక్షల రూపాయలను రుణమాఫీ అమలు చేశామని చెప్పడం సరైంది కాదన్నారు. రానున్న మూడు,నాలుగు రోజుల్లో రైతులకు రుణమాఫీ చేయకుంటే బీ.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలిచిపెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, చౌటుపల్లి రవి మాజీ జెడ్పిటిసి, కౌన్సిలర్లు బోదిరే నరసయ్య,మూత లింబాద్రి, పర్స నవీన్, మాజీ సర్పంచులు సిద్ధపల్లి రాములు, రాగి నరసింహ చారి నాయకులు కర్నె సత్య గంగయ్య,పతాని లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

అక్షర విజేత, మోర్తాడ్ : ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి అందించే వరకు, రైతులకు అండగా నిలిచి అవసరమైతే ఉద్యమాలను ఉధృతం చేసి రైతులకు రుణమాఫీ అందించే వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు అండగా ఉంటారని మోర్తాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, బిఆర్ఎస్ పార్టీ రైతు బంధు అధ్యక్షులు పరస దేవన్న మోర్తాడ్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేకసమావేశం నిర్వహించి, అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి, రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పటివరకు 30శాతం రైతులకు మాత్రమే అందజేసి చేతులు దులుపుకున్నారని వారు ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీలో లేనిపోని అడ్డగోలు నిబంధనలు పెట్టి మరో 70 మంది శాతం రైతులు రుణమాఫీకి నోచుకోకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతులను మోసం చేసిందన్నారు. ఎలాంటి నిబంధనలేని రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం



వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సంపూర్ణంగా రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి చేయకుంటే రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలిచి సంపూర్ణ రుణమాఫీ అయ్యేవరకు రైతులతో ప్రజాక్షేత్రంలో పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ తాజా ఎంపీపీ శివ లింగు శ్రీనివాస్, మాజీ తాజా వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, జిల్లా నాయకులు గోపిడి సత్యనారాయణ, మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ తీగల సుభాష్, సందీప్, యూసుఫ్, రాజేశ్వర్, చిన్నారెడ్డి, భోగ ఆనంద్, శాస్త్రి, భూమారెడ్డి, దేవన్న, రాజేందర్, నవీన్, రోహిత్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం దంపతులను విమర్శించే అర్హత బొల్లంకు లేదు...

### బట్టు శ్రీహరి ఓయూ టీజేఏసీ చైర్మన్

అక్షరవిజేత కోదాడ. కోదాడ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రేట్లు విమర్శించే కనీస అర్హత మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని పదవుల కోసం పార్టీల వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్ముకున్న వారిని పంగనామాలు పెట్టిన ఘనత ఆయనందని ఓయూ టీఎస్ జేఏసీ చైర్మన్ బట్టు శ్రీహరి నాయక్ అన్నారు. బుధవారం కోదాడ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో అదృష్టం కొద్ది స్వల్ప మెజార్టీతో గెలిచి నియోజకవర్గాన్ని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా గంజాయి కేంద్రంగా మార్చిన బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తం దంపతులను విమర్శించడం దయాలు వేదాలు వెళ్ళినట్టు ఉందన్నారు. కోదాడ ప్రాంత ప్రజల మల్లయ్యను మరిచిపోయి 8 నెలలు దాటిందని ఇప్పుడు సొంత గ్రామాల్లో వార్డు



సభ్యుడు కూడా గెలవడని అన్నారు. కోదాడలో మట్టిని ఇసుకను అమ్ముకున్న నీచ బుద్ధి మల్లయ్యదని రియల్ ఎస్టేట్ వెంచర్ లో నుంచి డబ్బులు వసూలు చేసే ప్రజల చేత చిత్కారానికి గురైన మల్లయ్య యాదవ్ నాలుకను అదుపులో పెట్టుకోవాలని లేని పక్షంలో తగిన విధంగా బుద్ధి చెప్పడానికి ఓయూ జెఏసి సిద్ధంగా ఉందన్నారు

అక్షర విజేత

## రైతులకు నూటికి నూరు శాతం

# కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

-బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : రైతులకు నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, చరిత్రలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని అందిస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏమాత్రం న్యాయం చేయకపోగా వారికి సకాలంలో రైతుబంధు, రుణమాఫీ ఇవ్వక రైతులకు ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శించే హక్కు టిఆర్ఎస్ పార్టీ నాయకులపై లేదని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రైతులందరికీ రుణమాఫీ అందించడంతోపాటు వారికి న్యాయం చేస్తున్న ఘనత కూడా తమదేఅని అన్నారు. రుణమాఫీ విషయంలో బ్యాంకులలో సాంకేతిక సమస్యలు ఏర్పడకుండా జిల్లా కలెక్టర్ తో చర్చించి ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని కలెక్టర్ కు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. తప్పకుండా ఎలాగైనా రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అందించడంతో పాటు రైతుబంధు కూడా అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర కోపరేటివ్ సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, రాష్ట్ర నాయకులు గడుగు గంగాధర్, మైనార్టీ నాయకులు జావిద్ ఆక్రం తదితరులు పాల్గొన్నారు.

## బోధనా విధానం విద్యార్థులకు అర్థమయ్యేలా ఉండాలి

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



అక్షరవిజేత కోదాడ. చిలుకూరు మండలంలోని సీతారాంపురం, నారాయణపురం గ్రామలలోని యం.పి.పి.ఎస్., జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలని సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్న అడిగి తెలుసుకున్నారు. నాల్గవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యార్థులు ప్రతి రోజు ఏకరూప దుస్తులు ధరించే విధంగా చూడాలని ఉపాధ్యాయులతో కలెక్టర్ అన్నారు.పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేసిన పనులను, వాటర్ సంపూ లోని నీరు ని పరిశీలించారు. అనంతరం నారాయణపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆర్వో ప్లాంట్ ని పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా తయారు చేసిన కూరను, అలాగే భోజనానికి సిద్ధంగా ఉన్న బియ్యాన్ని పరిశీలించి వంటలు నాణ్యత, రుచి గా మేను ప్రకారం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నారాయణపురం యం.పి. పి.ఎస్. ని సందర్శించి ఐదవ తరగతి విద్యార్థులను ప్రతి రోజు ఐదు ఆంగ్లం పదాలు నేర్పుతున్నారా అని విద్యార్థులను అడిగార, పలు ఆంగ్ల పదాలను కలెక్టర్ విద్యార్థులను అడగగా వారు ఆంగ్ల పదం అర్థం తో పాటు స్పెల్లింగ్ కూడా చెప్పటం తో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎం. ఈ. ఓ సలీం షరీఫ్, ప్రధాన ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, సైదమ్మ, కృష్ణయ్య,ఉపాధ్యాయులు డి యన్ ప్రసాద్, శాంతి కుమారి, జ్యోతి, సుఖ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ చేపట్టాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ చేపట్టాలని జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో నిందితుడి దిష్టి బొమ్మను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో దహనం చేసారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సంధ్యా రాణి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట విద్యార్థినిలపై, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించినా అమలు కావట్లేదన్నారు. ఇన్ని రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వీడట్లేదన్నారు. విద్యార్థులు చదువుకున్న ప్రాంతంలో, మహిళలు పని చేసే ప్రాంతాల్లో ఏదో రకంగా వేధిస్తున్నారాన్నారు. చట్టాలు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు చుట్టాలుగా మారుతున్నాయని, ఆ విధంగా కాకుండా సుప్రీంకోర్టు జడ్జి న్యాయ విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కేవలం విద్యలో ఆర్థిక అంశాలే నేర్పిస్తున్న తరుణంలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, మానవ విలువలు పెంపొందించే విధంగా విద్యా ప్రమాణాలు ఉండాల్సిందిగా ప్రభుత్వాలను, విద్యావంతులను, ప్రజలను కోరారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయస్థానాన్ని కోరారు. భారతదేశంలో ఎక్కడో ఒకచోట మహిళలపై, విద్యార్థినిలపై, పసి పాపలపై దాడులు జరుగుతూనే ఉండడం, నిందితున అరెస్టు చేయడం, సభ్య సమాజం తలదించుకునే విధంగా మన దేశంలో ఈ విధంగా ఘటనలు జరగడం చాలా సిగ్గుచేటన్నారు. యువతులను కేవలం సెక్స్ బొమ్మలుగా చూపించే చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. అదేవిధంగా యువత పెడదారి పట్టడానికి అతి ముఖ్యమైన విషయం (డ్రగ్స్, గంజాయి మత్తు పానీయాలు, వీటిని అరికట్టే విధంగా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు సృజన్, నసీర్, ప్రణయ్, వివేక్ పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి గౌర, జిల్లా కమిటీ సభ్యులు కీర్తన, నాయకులు అమూల్య, లలిత, సౌజన్య, అంబిక, పద్మ, స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో ఏఎస్ఐ మృతి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గుండెపోటుతో ఎస్సై మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం నగరంలోని గాయత్రి నగర్ లో చోటుచేసుకుంది. గాయత్రి నగర్ కు చెందిన దత్తాద్రి (52) నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పని చేస్తున్నాడు. ఉదయం వేళ వ్యాయామం చేస్తుండగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.



## పోలీస్ కమీషనరేట్ లో మళ్లీ ఎస్ఐల బదిలీలు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోలీస్ కమీషనరేట్ పరిధిలో పది రోజులలో పలువురు ఎస్ఐలకు రెండోసారి బదిలీ చేస్తు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేశారు. ఇటీవల కమ్మర్ పల్లి నుంచి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా నియమితులైన రాజశేఖర్ ను మాక్లూర్ కు బదిలీ చేశారు. బోధన్ టౌన్ ఎస్ఐ మచ్చేందర్ ను బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ గా బదిలీ చేశారు. ఇటీవల విఆర్ కు పంపిన పాండేరావును ఒకటవ టౌన్ ఎస్ఐ-1 గా నియమించారు. ఆర్మూర్ ఎస్ఐ-1 గా ఉన్న గంగాధర్ ను నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ ఎస్ఐ-1 గా, ఐదవ టౌన్ ఎస్ఐ వెంకట రావును ఆరవ టౌన్ ఎస్.హెచ్.ఓ గా బదిలీ చేశారు. ఒకటవ టౌన్ ఎస్ఐ-1గా పనిచేస్తున్న విక్రమ్ ను మెర్రాడ్ ఎస్.హెచ్.ఓ గా నియమించారు. ఎస్.బి లో ఉన్న సాయన్నను రూద్రూర్ ఎస్.హెచ్.ఓ గా, విఆర్ లో ఉన్న గోవింద్ కు ఆర్మూర్ ఎస్ఐ-1గా, ఇంద్రకరణ్ రెడ్డిని ఆర్మూర్ ఎస్ఐ-2 గా, ఆర్మూర్ లో ఎస్ఐ-1 ఉన్న గంగాధర్ ను విఆర్ కు బదిలీ చేశారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పల్నాటి కార్తీక్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యవర్గంలో ఇందూర్ నగరానికి చెందిన పల్నాటి కార్తీక్ కు చోటు దక్కింది. 15 ఏళ్లుగా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి చురుకుగా పనిచేస్తున్న కార్తీక్ సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో బీజేవైఎం నగర ప్రధానకార్యదర్శిగా, అసెంబ్లీ కన్వీనర్ గా, ప్రస్తుతం 25వ డివిజన్ శక్తికేంద్ర ఇంచార్జ్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన పైన నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న రాష్ట్ర కమిటీకి అందుకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. యువమోర్చ బలోపేతానికి పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## జిజిహెచ్ లో రక్షా బంధన్ నిర్వహించిన బ్రహ్మకుమారీలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆధ్యాత్మిక వేత్తలు బ్రహ్మకుమారీలు అయినా సునీత బెహన్ జి, శ్రీనివాస్ వారి బృందం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ కి ఆసుపత్రి సిబ్బందికి రక్షా బంధన్ పురస్కరించుకొని రాఖీలను కట్టి శుభవచనాలను పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది సేవలు విలువ కట్టలేనివని కొనియాడారు. ఆసుపత్రిలో ధర్నా చేస్తున్న జూడా లకు సంఘీభావం తెలియజేస్తూ, వారి విధుల పట్ల, వ్యక్తిత్వం పట్ల, మానసిక వికాసం పట్ల ప్రేరణను కలిగించే విధంగా ఉపన్యాసించారు.

## ఎస్పీని కలిసిన కాగజ్ నగర్ నూతన ఎస్ఐ ధీకొండ రమేష్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ధీకొండ రమేష్ బుధవారం కొమురంభీం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డివి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ, కాగజ్ నగర్ పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎస్పి సూచనలు చేయడం జరిగింది.

## కాగజ్ నగర్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భారత్ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా బుధవారం కాగజ్ నగర్ లో బంద్ ప్రశాంతగా కొనసాగుతుంది. పట్టణంలో పలు వీధుల గుండా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి నాయకులు ప్రశాంతంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. భారత్ బందు కు మద్దత్తు తెలిపిన పట్టణ వ్యాపారవేత్తలకు, విద్యా సంస్థలకు ధన్యవాదాలు

### ఆగండి... ఆగండి

**హైదరాబాద్, ఆగస్టు 21** హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తి వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు రేపటి వరకు కూల్చివేతలు చేపట్టొద్దని చెప్పింది. హైడ్రా విధివిధానాలను ప్రశ్నించింది. అయితే జీవో నెంబర్ 111 ఈ హైడ్రా పరిధిలోకి రాదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు చెప్పారు. జన్వాడ ఫామ్‌హౌస్ కూల్చొద్దని వేసిన పిటిషన్ విచారించిన న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. తెలిపారు.

# విద్యుత్ సమస్యలపై అర్నకొండ లో వెల్లువెత్తిన ఫిర్యాదులు

**పరిష్కరించాలని సూచించిన చైర్ పర్సన్ ఫోరం చైర్ పర్సన్ వేణుగోపాల చారి**

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ తమ ట్రాన్స్ఫార్మర్ ల ఓవర్ లోడ్ గురించి , లో ఓల్టేజి, ప్రమాధకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల వద్ద భద్రత కల్పించడం, వంటి అంశాలపై పలు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులు అందుకున్న చైర్ పర్సన్ వేణుగోపాల చారి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.రాగంపేట గ్రామంలో గల సింగిల్ ఫెజ్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ లను మూడు ఫేజుల ట్రాన్స్ ఫార్మర్ గా మార్చాలనిబీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాగంపేట రైతులు విజ్ఞప్తి చేయగా వెంటనే పరిష్కరించమని వేణుగోపాల చారి ఆదేశాలు జారీ చేశారు.అర్నకొండ లో అధిక ఓల్టేజి 440 కేవీఏ లైన్ కిందగల విద్యుత్ లైన్ లు వున్నాయని రైతులు ఫిర్యాదు చేయగా దారి మల్లించాలని సూచించారు.కార్యక్రమంలో ఫోరం సభ్యులు, రమేష్, చరణ్ దాస్, నరేందర్,అర్నకొండ తాజా మాజీ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, మాజీ కారోబార్ అంజయ్య విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ తిరుపతి, సహాయ డివిజనల్ ఇంజనీర్, సత్యనారాయణసీనియర్ అకౌంట్స్ అధికారి రాజేశం, , అర్నకొండ సహాయ ఇంజనీర్ ఓంకార్, చొప్పదండి, గుండి, గంగాధర, ఆచంపల్లి సహాయ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్ లు, రైతులు వెంకటేష్,ఓదెలు, సతీష్, గంగయ్య , సంపత్, తిరుపతి రెడ్డి, వెంకట్రం రెడ్డి, దుష్యంత్ రెడ్డి, సిబ్బంది యూసఫ్, శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ తో కలిసి బోర్గం(పి) శివారులోని నాన్ లేఅవుట్ ప్లాట్లను పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన సందర్భంగా గమనించిన అంశాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులను అనవసర ఇబ్బందులకు గురిచేయకూడదని, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పాదదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

# చొప్పదండి బంద్ విజయవంతం

**అక్షర విజేత,చొప్పదండి:**ఎస్సీ, ఎస్టీల ఉప వర్గీకరణ నను రాష్ట్రాలు అమలు చేయవచ్చని మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ...ఆగష్టు 21న,భారత్ బంద్ లో బాగంగా చొప్పదండి మండల కేంద్రం లో బంద్ స్వచ్ఛందంగా ప్రజలు పాటించారు. ఈ బంద్ ను విజయవంతం చేయుటకు పాటుపడిన మండల మాల మహానాడు యువత,బీఎస్పీ పార్టీ,దళిత సంఘాల నాయకులకు ,సహకరించిన అందరికీ మాల మహానాడు మండలశాఖ తరపున అధ్యక్షుడు కున మల్ల చంద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బంద్ లో వ్యాపార ,వర్తక దుకాణాలు హెూటల్,ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు,కళాశాలలు బందు పాటించారు... ఈ కార్యక్రమంలో మాలసంఘం మండల శాఖతో పాటు,బీఎస్పీ,దళిత సంఘాల నాయకులు పాల్గొని ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ,సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూనినాదాలిచ్చారు, కోర్టు తీర్పును రివ్యూచేయాలన్నారు,ఈ కార్యక్రమం లో బీఎస్పీ నియోజక వర్గ బాధ్యుడు పిట్ట మనోహర్,నల్లాల అఖిల్, మండలప్రధాన కార్యదర్శి యశోద రాజయ్య,ఉపాధ్యక్షులు పురుషోత్తం కనకయ్య,కల్లె రాజు,యూత్ అధ్యక్షుడు కల్లెం నవీన్ కుమార్ ,ఈసారపు అజయ్,అన్ని గ్రామాల సంఘ అధ్యక్షులు కాటం శంకర్, మ్యాకల తిరుపతి,ఆనంతుల శేఖర్,బత్తుల హరీష్,అన్ని గ్రామాల సంఘ యువకులు హన్మాండ్ల లక్ష్మీకాంత్,పిట్టల ఉదయ్,తమ్మడి సోను,సాయి,మహేష్,మల్లేష్, నాయిని కాంతయ్య, బీమా శ్రావణ్ కుమార్,నల్లాల కళ్యాణ్, బొట్ల శ్రీధర్,మ్యకల అనిల్ కుమార్,మహేష్, చిలుక ప్రదీప్,కల్లెం రమేష్,సందీప్,మద్దెల నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.




## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

**ముఖ్యమంత్రితో కలిసి స్థల పరిశీలన చేసిన కెఎల్ఆర్**

**అక్షర విజేత మహేశ్వరం**రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్థల పరిశీలన తోపాటు సమీక్షా చేశారు. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలను అనుగుణంగా కాంగ్రెస్ చర్యలు చేపడుతుందని కెఎల్ఆర్ తెలిపారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేసిన మాజీ జడ్పీటిసి గీకురు రవీందర్

అక్షర విజేత:చిగురుమామిడి : చిగురుమామిడి మండలములో అధిక విద్యుత్ లోడు వల్ల విద్యుత్ వినియోగ దారులు,వ్యవసాయ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం సమర్పిస్తూ, మంత్రి తో మాట్లాడుతూ చిగురుమామిడి మండలములో మండల కేంద్రం,బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపెల్లి గ్రామాలకు అధిక లోడుతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, వర్షాకాలములో బ్రేక్ డౌన్ కావడముతో వినియోగ దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక చిగురుమామిడి మండల కేంద్రం నాలుగు ఫీడర్లతో సంబంధం ఉండి చిన్న చిన్న చిరు జల్లులకే కరెంట్ అంతరాయం కలుగుతుందన్నారు.ఈ సమస్యను గత 3,4 సంవత్సరాల క్రితమే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటి పలు సమస్యల నివారణకు సుందరగిరి గ్రామములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 మంజూరు చేయాలని కోరారు. సబ్ స్టేషన్ కు కావాల్సిన అనుకూలమైన స్థల సేకరణ కూడా జరిగిందని ఆయన అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.



# దుర్గామాత నాబిశిల దేవతా దివ్య ప్రతిష్టా మహోత్సవము

అక్షర విజేత గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ దుర్గా మాత నాబిశిల దేవతా దివ్యప్రతిష్టా మహోత్సవము కార్యక్రమం ప్రారంభించారు.గోపూజ, గణపతి పూజ, స్వస్తివాచనము, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, దీక్ష ధారణ,మంటప సంస్కారములు, కలశస్థాపన. దుర్గమ్మ దేవిని గ్రామంలో ఊరేగించారు. దుర్గమ్మ దేవిని గల్లి గల్లికి తిప్పుతూ దేవికి మంగళారతులతో జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలో పెద్దమ్మ తల్లికి ముత్యాలమ్మకు పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. పోతురాజు వేషం వేసి డప్పు వాయిద్యాలతో కల నృత్యాలతో బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లికి ముత్యాలమ్మకు పోచమ్మకు బోనాలు చేసి ప్రజలు మొక్కులను తీర్చుకున్నారు.ఆవాహిత దేవతా హెరీమములు,అగ్ని ప్రతిష్ట,జలాధివాసము, అధివాసాంగ హెరీమములు, మంగళహారతి,మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులుతదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ

# మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన

అక్షర విజేత: చిగురుమామిడి :ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు, గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాల, మాల ఉపకులాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు రాకం కరుణాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను కాలరాయడానికి కొంతమంది వ్యక్తులు తమ రాజకీయ స్వార్థం కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పేరుతో కోర్టులో కేసులు వేసి, రాజ్యాంగ ధర్మాసనాన్ని ప్రక్కదోవ పట్టించడమే కాకుండా రాష్ట్రాలకు వర్గీకరణ హక్కులు కల్పించడం కూడా దళితులను అనుగదొక్కడమే అన్నారు. మోసపూరిత కుట్రతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి పార్లమెంటులో చర్చ జరగకుండా తీర్మానం చేయడం సరైంది కాదన్నారు. దళితులను రాజ్యాధికారం నుండి దూరం చేయాలనే కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. వెంటనే ఈ తీర్పును బేషరతుగా వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి దోనుగు సతీష్,గాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జెల్ల ప్రతాప్, నాయకులు జెల్ల చంద్రయ్య, మహేందర్,శ్రీనివాస్, శంకర్, దేవయ్య,కిషన్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్

# శిక్షణ కు దరఖాస్తులు సేకరణ

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మన్సాన్పల్లి దుబ్బచర్ల సుభాన్ పూర్ గ్రామలలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాలకు దరఖాస్తు సేకరణ కార్యక్రమం,(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాలు దరఖాస్తులు సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం, విచ్చేయడం జరుగుతుంది. కనుక ఆయా గ్రామాల డ్వాక్రా గ్రూప్ స్వయం సహాక సంఘాల మహిళలు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ నేర్చుకునే ఆసక్తి కలిగిన వారు పదో తరగతి పాసై టైలరింగ్ కటింగ్ కుట్టడం వచ్చి ఉండాలి ఆసక్తి కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకుని సొంత వ్యాపారం చేసుకోవాలని మీకు ఆన్లైన్ బిజినెస్ గురించి మరియు యూనిట్స్ ఏర్పాటు చేసి మెటీరియల్స్ ఇచ్చిఅన్ని సహాయ సహకారాలు అందిస్తామని మరియు శిక్షణ తర్వాత స్టైఫండ్.ఇచ్చి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు మరిన్ని వివరాల కోసం సంప్రదించండి షేక్ హాజీ బాబా,ఫోన్ నెంబర్ 97057 42706గ్రామం మండలం మహేశ్వరం సొసైటీ ఫర్ ఎకనమికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్



# నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండల నూతన ఎస్సైగా




నియమితులైన వెంకట్ రెడ్డి ని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్,నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్,చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ గౌడ్,మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,మాజీ జెడ్పిటిసి భీముడు,జెసిపి వెంకటయ్య,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య,కడారి వెంకటయ్య, సహాదేవ,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్ లను అప్పగించిన ఎస్.హెచ్.ఓ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ఆరవ టౌన్ పోలీస్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను ఎస్.హెచ్.ఓ మొగులయ్య బాధితులకు అప్పగించారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 12 సెల్ ఫోన్ లను కనిపెట్టి వాటిని బుధవారం పోలీసు స్టేషన్ లో బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# అనారోగ్యం తో మరణించిన మాజీ ఎంపిటిసికి అండ

## సత్య హరిచంద్ర పౌండేషన్ క్వింటాల్ బియ్యం అందజేత



అక్షరవిజేత,చారకొండ:జూపల్లి గ్రామనికి చెందిన కళాకారుడు,మాజీ కల్వకుర్తి వ్యవసాయ కమిటీ డైరెక్టర్,మాజీ జూపల్లి ఎంపిటిసి ఆరెకంటి బాలస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం సత్య హరిచంద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో జూపల్లి నకిన మౌని రాములు యాదవ్,కుమ్మరి నిరంజన్ తోటి మిత్రునికి సహాయం కొరకు 100 కేజీల బియ్యం వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాములు యాదవ్ తోటి మిత్రుడు బాలస్వామి మరణించడంతో కళాబృందం తెప్పించి అంత్యక్రియలు నిర్వహించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 31 మందికి జరిమానా

**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 31, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 31 మందికి ? 18,500/-వేల రూపాయల జరిమాన విధించారు
ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి...

పేట ఎస్సై శంకర్.



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని పుత్తలూరు. అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ప్రజలకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.. నేరాలు శిక్షలు గురించి ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో వృద్ధులకు వైద్య శిబిరం...

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట లోని యునాని ఆసుపత్రి వద్ద బుధవారం వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించారు.. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విధానాల ద్వారా సులువైన చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. ఆయుష్ అనగా సాంప్రదాయ వైద్య విధానాల సమాహారం.. ఆయుర్వేదం యోగ ప్రకృతి చికిత్స యునాని హోమియోపతి అని వారికి వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ రజిని.. యునాని వైద్యురాలు కన్నీరున్నీసా.. ఫార్మసిస్ట్ ప్రియా కుమారి సుస్మిత.. సిబ్బంది జాఫర్ సాయిలు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ లలోనే అడ్డాలు . . . పైరవీల జోరు

-కొత్తగా వచ్చిన స్టేషన్ అధికారులను మచ్చిక చేసుకుంటున్న పైరవీకారులు

-అతిథి మర్యాదలతో సఫర్యాలు చేస్తున్న పైరవీకారులు

-స్టేషన్ కు వచ్చే ఏ పంచాయితీ అయినా సెటిల్ కావాల్సిందే

-ప్రశ్నించే వారు లేకపోవడంతో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న పైరవీకారులు

-నగర శివారులోని ఓ స్టేషన్ లో ఏ అధికారి వచ్చిన ఆ వ్యక్తితో దోస్తానా చేయాల్సిందే




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని పోలీస్ స్టేషన్ లు పైరవీకారులకు అడ్డాలుగా మారాయి. ఒకప్పుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లాంటే జంకుకునే సదరు పైరవీకారులు ప్రస్తుతం పోలీస్ స్టేషన్ ఆవరణలో అడ్డాలుగా వేసుకుంటున్నారు. పైరవీకారులపై గతంలో కేసులు నమోదైన ప్రస్తుతం రాజకీయ పార్టీ నాయకులుగా చెలామణి అవుతూ పోలీస్ స్టేషన్ లలో చోటామోటా కేసుల వెళ్లి అధికారులను మచ్చిక చేసుకుని వారిని గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. కొత్తగా వచ్చిన పోలీస్ అధికారులకు అతిథి మర్యాదలు, సఫర్యాలు చేసి వారితో నమ్మకంగా ఉంటున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ కు ఏ కేసు వచ్చినా ముందుగానే సదరు పైరవీకారులు విషయం తెలుసుకుని అధికారులకు వద్దకు తీసుకెళ్తున్నట్లు సంబంధిత పోలీసు సిబ్బంది బాహాటంగానే చెబుతున్నారు. కొందరు పైరవీకారులు స్టేషన్ అధికారులకు దూరప్రాంతాలకు వెళ్లాల్సివచ్చినప్పుడు కారును సమకూరుస్తున్నారు. ప్రస్తుతం స్టేషన్ లలో ఏ అధికారి పుట్టిన రోజు అయిన బర్త్ డే లు నిర్వహించడం పరిపాటిగా మారింది. దీంతో స్థానిక ప్రజలు సైతం సదరు పైరవీకారులు చెప్పిందే అధికారుల వద్ద వేదం అన్నట్లు నమ్మి చేతి చమురు విధిల్చుకుంటున్నారు. నగర నడిబొడ్డున ఉన్న ఓ పోలీస్ స్టేషన్ లో మైనార్టీ ప్రాంతానికి చెందిన కొందరు లీడర్లు దర్జాగా సంబంధిత పోలీసు అధికారి రూంలోకి వెళ్లి పని చక్కదిద్దుకుని వస్తున్నారు. అయితే వీరిపై గతంలో సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పలు కేసుల్లో ఉన్నారు. నగరంలోని మరో పోలీస్ స్టేషన్ లో ఏ అధికారి వచ్చినా సదరు వ్యక్తి ఆ అధికారి పనులు చక్కదిద్దాల్సిందే. ఆ ఏరియాలో ఓ మాంసం దుకాణం నిర్వహిస్తూ ఉండే సదరు వ్యక్తి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఏ కేసునైనా ఇట్టే పరిష్కరుంచుకోపోతారని టౌన్ సిబ్బంది బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నగర శివారులోని ఓ పోలీస్ స్టేషన్ లో ఓ హెడ్ కానిస్టేబుల్ పంచాయతీలు నిర్వహిస్తున్నాడని ఆరోపణలున్నాయి. అతనిపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్ కు వచ్చే బాధితులు ఏ కేసుపై వచ్చిన స్టేషన్ ఆఫీసర్ కు తెలియకుండానే పంచాయతీ నిర్వహిస్తున్నాడనే స్టేషన్ సిబ్బందే బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ కానిస్టేబుల్ మట్కా నిర్వాహకులతో దోస్తానా నిర్వహిస్తున్నాడు. వారి నుంచి నెల నెల మామూళ్ళు వసూల్ చేస్తున్నాడనే ఆరోపణలున్నాయి. గతంలో సదరు కానిస్టేబుల్ ఇదే మాట్కా నిర్వాహకుల నుంచి మామూళ్ళు వసూల్ చేస్తున్నాడని సస్పెండ్ చేశారు. నగర శివారు పోలీస్ స్టేషన్ కు ఎంత మంది అధికారులు మారిన ఆ వ్యక్తితో దోస్తానా చేయాల్సిందే. అధికారికి ఏ చిన్న పనైనా సదరు వ్యక్తి చక్క దిద్దుతారు. దర్జాగా పోలీస్ స్టేషన్ లో బండిపై కూర్చోని స్టేషన్ కు వచ్చిపోయే వారితో కేసుల సమాచారం తెలుసుకుని సంబంధిత అధికారి వద్ద కేసు చక్కబెడుతారని సంబంధి స్టేషన్ సిబ్బంది వాపోతున్నారు.

# కాకరపల్లి గ్రామంలో జి ఏ పి పొలంబడి.....

మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కాకరపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ చే చేపట్టిన మేలైన వరి పంట ల యజమాన్యం పద్ధతులపై జి ఏ పి పలంబడి కార్యక్రమము బుధవారం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ బెంగాల్ పద్ధతిలో ఉడుపు చేయుట ద్వారా సాధారణము కంటే నాలుగు నుంచి ఐదు క్వింటాలు బస్తాలు దిగుబడి అధికంగా వస్తుందని, కావున పొలంబడి రైతులందరూ ఈ పద్ధతిలో వరి ఉడుపు చేయుట శ్రేయస్కరము అని, దీనిలో భాగంగా వరి ఉడుపు ఉడిచినప్పుడు నీరు దమ్ములో ఎక్కువ ఉండరాదని బురద పదునులో ఉండటం ద్వారా చేను త్వరగా




మొన తేరుతుందని, నారు కట్టలు మొనలు తుడిసి నాటడం ద్వారా కాండం తొలుచూ పురుగు గుడ్లు సముదాయము నాశనం అవుతుందని తెలిపారు. అలాగే రైతులకు "ద్రవ జీవ అమృతము "తయారు చేసే విధానము, దానిని ఉపయోగించే విధానము లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ శివకుమారి, వ్యవసాయ శాఖ సహాయకులు, హార్టికల్చర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నారు సంత స్థలాన్ని కాపాడండి

**అక్షర విజేత, పెబ్బేరు:** పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలో సంతస్థల విషయమై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి పెబ్బేరు సంత స్థల విషయమై మంగళవారం జరిగిన ప్రెస్ మీట్ కు స్పందనగా మునిసిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ బుధవారం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత స్థల విషయంలో గత 34 సంవత్సరముల నుండి దేవాలయ శాఖ మరియు పూజారుల మధ్య వివాదం ఉన్న విషయం అందరికీ తెలిసినదేనని, ఆ తరువాత కొంత భూమికి ఓఆర్ సి రావడం జరిగిందని తెలిపారు.కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి సూచన మేరకు పాలకవర్గం



తీర్మానం చేసి పంపడం 9 నెలలు గడుస్తున్న ప్రస్తుత ప్రభుత్వం లోని ఎమ్మెల్యే,ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, జిల్లా మినిస్టర్ సంతస్థల విషయమై ఎలాంటి తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా సంబంధించిన నాయకుడేనని,వారు తక్షణమే స్పందించి సంతస్థలం మొత్తం మున్సిపాలిటీకి చెందే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, గోపి బాబు,రామకృష్ణ, పార్వతీ మహేందర్, వడ్డేమోని పద్మ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మండలం కొత్త సూగురు గ్రామానికి చెందిన ముంత రాజు వృత్తిరీత్యా గొర్రెల కాపరి. అతని భార్య ముంత సువర్ణ గృహిణి(39). ముంత రాజు వనపర్తి శివారులో గొర్రెలను మేపుటకై రెండు రోజులుగా అక్కడే ఉండవలసి వచ్చింది.ఈ సందర్భంలో బుధవారం ఉదయం ముంత సువర్ణ ఇంటి దగ్గర ఉన్న గొర్రె పిల్లలను విడవడానికి ఇంటి ఆవరణలో ఉన్న ఇనుపరాడ్డును ముట్టుకోగా,అట్టి ఇనుప రాడ్డు విద్యుత్ తీగతో అనుసంధానమై ఉండడం వల్ల సువర్ణ విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మరణించింది.చుట్టుపక్కల స్థానికులు ముంత రాజుకు ఫోన్లో సమాచారం ఇవ్వగా ఇంటికి చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు.భర్త ముంత రాజు ఫిర్యాదు మేరకు పెబ్బేరు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి,కేసు నమోదు చేయడమైనదని ఎస్సై తెలిపారు.

## నూతన సీఐ రమేష్ కు సన్మానం

. **అక్షర విజేత జైనూర్** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కేంద్రంలో కొత్తగా వచ్చిన జైనూర్ సీఐ రమేష్ ను బుధవారం మహేబూబ్ బాబా సుల్తాన్ పాషాఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది.శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చట్టాన్ని అతిక్రమించిన ఎంత వారైనా చర్యలు తీసుకొని న్యాయం పక్షాన నిలబడాలని అన్నారు. ఈ సన్మానం కార్యక్రమంలో నార్నూర్ మండల కు చెందిన మహేబూబ్ బాబా సుల్తాన్ ఖాన్ ఫెరోజ్ ఖాన్ షేక్ సర్వర్ సహాబ్ పాషాఖాన్ పాల్గొన్నారు

## పిల్లలమర్రిని పున:ప్రారంభించిన మంత్రి జూపల్లి

**మహబూబ్ నగర్**ప్రసిద్ధి చేందిన పిల్లలమర్రిని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పున:ప్రారంభించారు. బుధవారం నుంచి సందర్శకులకు అనుమతి ఇచ్చారు.

మంత్రి జూపల్లి మాట్లాడుతూ ??పాశ్చాత్య దేశాల మాదిరిగానే రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. రాష్ట్రంలో టూరిజంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు.తూర్పు మధ్య ఆసియా దేశాలకి మించిన పర్యాటక ప్రాంతాలు మనదేశంలో, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. వాటి అన్నిటిపై విస్తృత ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న అన్ని టూరిజం కేంద్రాలలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం. టూరిజంకు మార్కెట్ కల్పించనున్నాం. యాంత్రిక జీవనంలో టూరిజం వల్ల వినోదం కలుగుతుంది. మహబూబ్ నగర్ జిల్లా టూరిజం అభివృద్ధికి తక్షణమే రూ 5 కోట్ల రూపాయలను ప్రకటిస్తున్నాం. ఆసియా ఖండంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలుగాంచిన పిల్లలమర్రి చెట్టును పర్యటకులకు ఈరోజు నుండి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో టూరిజం సర్క్యూట్ ను ఏర్పాటు చేయనున్నాం. ముఖ్యంగా నల్లమల అభయారణ్యం, మల్లెల తీర్థం, సోమశిల ,సరళసాగర్, కోయిల్ సాగర్ తో పాటు, ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వీటన్నిటిని కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 150 కిలోమీటర్ల నిడివి గల కృష్ణానది ఉంది. కృష్ణ బ్యాక్ వాటర్ లో వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరు నెలలో కనీసం ఒక్కసారైనా మానసికొల్లాసం కోసం పర్యాటక ప్రాంతాలు సందర్శించాలి. ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, మహబూబ్ నగర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పర్యాటక శాఖ ఎండీ ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం లో విజృంభించిన వైరల్ జ్వరాలు.

### ఎమ్మెల్యే దివ్య ఆదేశాలతో వైద్య సిబ్బంది అప్రమత్తం.

**అక్షర విజేత కోటనందూరు.**కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, జగన్నాధపురం గ్రామంలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉండటంతో తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ యామిని కావ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వారం రోజులు నుండి మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్యం అందించి వ్యాధులను అదుపులోకి తెచ్చారు. ఈరోజు(బుధవారం) జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు వైద్య శిబిరాన్ని సందర్శించారు. దోమల నివారణ కొరకు ఇండోర్ స్ప్రే చేశారు. దోమల నివారణ కొరకు మందు లార్వా చేపలు నిలవ ఉండే నీటిలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ లు మధు, ఎర్ర అబ్బాయి, జీవన్, సి హెచ్ ఓ రాజమణి హెచ్ ఎస్ విజయ్ కుమార్, హెచ్ వి మేరీ, ఎంఎల్ హెచ్పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### వర్గీకరణకు వ్యతిరేకంగా

# కోటనందూరులో మాలల జేఏసీ బంద్.



**అక్షర విజేత కోటనందూరు.**కాకినాడ జిల్లా, కోటనందూరులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు జేఏసీ బందు పాటించారు. రిజర్వేషన్ బసావో సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ పిలుపుమేరకు మరియు రాష్ట్ర మాలమహానాడు నాయకులు మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు తాడి బాబ్జి పిలుపుమేరకు మండలంలో అన్ని గ్రామాల నుండి మాల సోదరులు పార్టీలకతీతంగా వచ్చి బంద్ ను జయప్రదం చేశారు. మొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దుకాణ సముదాయాలు, బ్యాంకులు, స్కూళ్లను, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. కొంతసేపు తుని నర్సీపట్నం రోడ్డు స్థంబింప చేశారు. ఈ బంద్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి శంకర్రావు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాల జేఏసీ సోదరులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పై రాష్ట్రాలదే అంతిమ నిర్ణయం అని, అవసరమైన వారికి రిజర్వేషన్లు కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తిస్తుందని పేర్కొనడం దుర్మార్గమని అన్నారు. అస్పృశ్యత ఆధారంగా ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పిస్తే వాటిని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న మాల ప్రజాప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి మాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కోటనందూరు గ్రామం నుండి సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు, జేఏసీ ఆర్గనైజర్ ముక్కుడుపల్లి బాబురావు, బడుగు రాజేష్ కుమార్, దారకొండ జోగిరాజు, చెక్కా వీర్రాజు, అల్లు రాజబాబు, భీమవరపు కోట గ్రామం నుండి సర్పంచ్ జిగటాల వీరబాబు, ఎంపీటీసీ కొత్తపల్లి మాణిక్యాలరావు, నాగులాపల్లి సంజీవరావు, పృథ్వీ, అల్లిపూడి గ్రామం నుండి నేతల శివ, యాదిగిరి నానాజీ, కొట్టాం గ్రామం నుండి వడ్లమూరి అర్జున్, ఎమ్మిలి నాని, కొంద్రు కళ్యాణ్, చిన్నయ్యపాలెం గ్రామం నుండి బండి నాని బాబు, కే ఓ అగ్రహారం గ్రామం నుండి మండల కోఆప్షన్ సభ్యుడు జిగటాల కోట సత్తిబాబు, చిట్టిమూరి శివ తదితరులు పాల్గొన్నారు.

లో




మాలవ ధర్నా

కాకినాడ జిల్లా, కోటనందూరులో ప్రశాంతముగా బంద్ ముగిసింది. రిజర్వేషన్ బసావో సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ పిలుపుమేరకు మరియు రాష్ట్ర మాలమహానాడు నాయకులు మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు తాడి బాబ్జి పిలుపుమేరకు మండలంలో అన్ని గ్రామాల నుండి మాల సోదరులు పార్టీలకతీతంగా వచ్చి బంద్ ను జయప్రదం చేశారు. మొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దుకాణ సముదాయాలు, బ్యాంకులు, స్కూళ్లను, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. కొంతసేపు తుని నర్సీపట్నం రోడ్డు స్థంబింప చేశారు. ఈ బంద్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి శంకర్రావు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాల జేఏసీ సోదరులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పై రాష్ట్రాలదే అంతిమ నిర్ణయం అని, అవసరమైన వారికి రిజర్వేషన్లు కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తిస్తుందని పేర్కొనడం దుర్మార్గమని అన్నారు. అస్పృశ్యత ఆధారంగా ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పిస్తే వాటిని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న మాల ప్రజాప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి మాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కోటనందూరు గ్రామం నుండి సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు, జేఏసీ ఆర్గనైజర్ ముక్కుడుపల్లి బాబురావు, బడుగు రాజేష్ కుమార్, దారకొండ జోగిరాజు, చెక్కా వీర్రాజు, అల్లు రాజబాబు, భీమవరపు కోట గ్రామం నుండి సర్పంచ్ జిగటాల వీరబాబు, ఎంపీటీసీ కొత్తపల్లి మాణిక్యాలరావు, నాగులాపల్లి సంజీవరావు, పృథ్వీ, అల్లిపూడి గ్రామం నుండి నేతల శివ, యాదిగిరి నానాజీ, కొట్టాం గ్రామం నుండి వడ్లమూరి అర్జున్, ఎమ్మిలి నాని, కొంద్రు కళ్యాణ్, చిన్నయ్యపాలెం గ్రామం నుండి బండి నాని బాబు, కే ఓ అగ్రహారం గ్రామం నుండి మండల కోఆప్షన్ సభ్యుడు జిగటాల కోట సత్తిబాబు, చిట్టిమూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసమే షీ టీమ్‌లు

**కమాన్ పూర్**మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న అన్నారు. పెద్దపల్లి లోని గాయత్రి ఇంటర్ మిడియాట్ కాలేజి విద్యార్థులకు భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com